క్లుప్తంగా

మున్సిపల్ కార్మికుడి మృతి



కాశీనాథ్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న వెంకటరమణారెడ్డి తదితరులు

మీర్‌పేట: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్లంబర్‌గా పనిచేస్తున్న కార్మికుడు కాశీనాథ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ బాలాపూర్ మండల కార్యదర్శి అయోధ్య, వెంకటరమణారెడ్డి, తోటి కార్మికులు మంగళవారం కాశీనాథ్ భౌతికకాయానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కాశీనాథ్ సుదీర్ఘకాలంగా ఏఐటీయూసీలో సభ్యుడిగా పనిచేసి ఎన్నో సేవలందించారని గుర్తుచేశారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. నివాళి అర్పించిన వారిలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి నరేందర్ తదితరులున్నారు.

ఘనంగా టీచర్స్ డే



లార్డ్స్ స్కూల్‌లో వేడుకలు

బడంగ్‌పేట్: ఉపాధ్యాయుల దిక్సూచి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను లార్డ్స్ ఒలంపియాడ్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణన్ వేషధారణతో పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ.. సాధారణ ఉపాధ్యాయ స్థాయి నుంచి అత్యున్నత భారత రాష్ట్రపతి స్థాయికి చేరుకున్న మహోన్నత వ్యక్తి రాధాకృష్ణన్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



కంటి వైద్య శిబిరంలో సీపీఎం నేత నర్సింహ

యాచారం: మండలంలోని చింతుల్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. బీఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పాషా, నరహరి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో శంకర్ కంటి ఆస్పత్రి వైద్య బృందం శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని 200 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు వినోద్‌కుమార్, వెంకటేశ్, భూషన్, బుగ్గరాములు, జంగయ్య, రవి, యాదయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ఆర్ఐ రమేష్ తదితరులు

మంచాల: ప్రతి ఒక్క ఓటరు ఈవీఎం మిషన్ల వాడకం గురించి తెలుసుకోవాలని మంచాల ఆర్ఐ రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవీఎంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికల్లో ఈవీఎం మిషన్లను ఉపయోగిస్తారని తెలిపారు. ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) ఎలా పని చేస్తుందని ప్రజలకు వివరించారు. ప్రతి ఓటరు ఈవీఎం మిషన్లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దీంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయవచ్చన్నారు. కార్యక్రమంలో మంచాల సర్పంచ్ జగన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, కో–ఆప్షన్ సభ్యుడు బాలరాజు, రెవెన్యూ ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజ్, మంచాల బూత్‌స్థాయి అధికారులు యాదమ్మ, వరలక్ష్మి, సుశీల పాల్గొన్నారు.

గోలి శ్రీనివాస్‌రెడ్డికి సత్కారం



గోలి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఆమనగల్లు: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం మాడ్గుల మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు రాజు, రమేశ్, వెంకటయ్య, మల్లేశ్, శ్రీను, రాజు తదితరులు ఉన్నారు.

బోనం.. ఘటం.. కదిలిన జనం

- వైభవంగా సూర్యగిరి ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం
- మార్మోగిన అమ్మవారి నామస్మరణ

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ 40వ వార్షిక కల్యాణోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక అలకంరణ చేసి పూజలు నిర్వహించారు. అనతరం అమ్మవారి కల్యాణం అంగరంగ వైభంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా పలువురు భక్తులు అగ్నిగుండాల నుంచి నడిచి తమ భక్తిని చాటుకున్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులుతీరారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల నృత్యాల నడుమ ఎ.నాగేశ్వర్ గౌడ్ నుంచి అమ్మవారి ఘటము, బోనాల ఊరేగింపుతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈఓ శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు, నాగేశ్వర్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, జ్యోతి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్, సిబ్బంది కాశీనాథ్ పాల్గొన్నారు.



అమ్మవారి పూజలో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి



బోనమెత్తిన చిన్నారి

అమ్మవారిని దర్శించుకున్న నేతలు

సూర్యగిరి ఎల్లమ్మ వార్షిక కల్యాణోత్సవాల సందర్భంగా మంగళవారం విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు.



ఘటాన్ని దర్శించుకున్న వీరేందర్‌గౌడ్, శ్రీరాములు యాదవ్



నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



ఘటం ఊరేగింపులో పోతురాజులు

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్‌లోని కాలనీవాసులతో విద్యుత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీల సంక్షేమ సంఘ నాయకులు తమ కాలనీల్లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కొన్ని కాలనీలలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులలు ఎదుర్కుంటున్నామని తెలిపారు. కరెంటు స్తంభాలు, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని, ప్రజలకు అసౌకర్యం కల్పిస్తున్న కాలనీలలో చెత్త డబ్బాలు తొలగించాలని పలువురు కోరారు. అనంతర ం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులు తన దృష్టికి వచ్చిన సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శివప్రకాష్, శరత్‌చంద్ర, లక్ష్మీనారాయణ, విజయరంగా, జ్యోతి, శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

ఇబ్రహీంపట్నం: గుర్తింపు ఉన్న రాజకీయ పక్షాల ప్రతినిధులతో బుధవారం ఉ.11 గంటలకు ఇబ్రహీంపట్నంలోని కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ అనంతరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికలు, ఓటర్ల జాబితా తదితర అంశాలపై చర్చించనున్నారు.

ఆశ వర్కర్లను క్రమబద్ధీకరించండి



కందుకూరు పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

సీఐటీయూ మండల కన్వీనర్ బాలరాజ్

కందుకూరు: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఆశ వర్కర్లు కందుకూరు పీహెచ్‌సీ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం వైద్యాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ మాట్లాడుతూ.. గతంలో సీఎం కేసీఆర్ ఆశ వర్కర్లను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. నెలకు రూ.18 వేల వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రూ.పది లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. పని భారాన్ని తగ్గించి అధికారుల వేధింపులు ఆపాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జయసుధ, ముంతాజ్, అప్రోచ్, సురేఖ, బాలమణి, హేమలత, అనిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

బాలికపై బాలుడి లైంగిక దాడి

నిందితుడి అరెస్టు

సైదాబాద్: బాలికపై రెండేళ్లుగా లైంగిక దాడికి పాల్పడుతున్న బాలుడిని పోలీసులు అరెస్ట్ చేసి జువైనల్ హోంకు తరలించారు. సైదాబాద్ పీస్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సింగరేణి కాలనీలో నివసించే పదో తరగతి విద్యార్థినిపై అదే బస్తీలో నివసించే 9వ తరగతి విద్యార్థి రెండేళ్లుగా లైంగికదాడికి పాల్పడుతున్నాడు. బాలిక గర్భం దాల్చడంతో విషయం కుటుంబ సభ్యులకు తెలిసింది. వారి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధ్యతల స్వీకరణ

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్‌గా శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, మంచినీటి సరఫరాతోపాటు పలు కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారంపై దృష్టి పెడతానన్నారు.

బోగస్ ఓట్లు తొలగించండి

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాములు యాదవ్

కందుకూరు: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో అధికార పార్టీ అండదండలతో వేల సంఖ్యలో బోగస్ ఓట్లు నమోదు చేశారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం రాత్రి కందుకూరు ఆర్డీఓ సూరజ్ కుమార్‌ను బోగస్ ఓట్లను లిస్టు నుంచి తొలగించాలని విన్నవించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ఒక్కో ఇంటి అడ్రస్‌పై 300 ఓట్ల వరకు నమోదు చేశారని.. ఖాళీ ప్లాట్లపై కూడా ఓటర్లుగా నమోదు చేయించారని వివరించారు. ఈ బోగస్ ఓట్లను వెంటనే లిస్టు నుంచి తొలగించాలని కోరారు. ఈ విషయమై పార్టీ అధిష్టానంతో కలిసి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, కౌన్సిలర్ రాజమోని రాజు, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు మంద పాండు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బాలరాజ్, నాయకులు నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, భూమిరెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీరాములుయాదవ్ తదితరులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపాల్ కమిషనర్ శ్రీకాంత్

తుర్కయంజాల్ : ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్. శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం పురపాలక సంఘం పరిధిలోని పలు లోతట్టు, ప్రాంతాలు, చెరువులు, కాల్వలను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే మున్సిపల్ కార్యాలయంలోని కంట్రోల్ రూం ఫోన్ నంబర్లను 9550438213, 9966995842 సంప్రదించాలని సూచించారు.



మాసబ్ చెరువు కాల్వను పరిశీలిస్తున్న కమిషనర్

విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త

యాచారం: ఎడతెరిపి లేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కొప్పు సుకన్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తాగునీటి పైపులు లీకేజీలు కాకుండా, ప్రజలకు కలుషతమైన నీరు సరఫరా కాకుండా, డ్రైనేజీ కాల్వలు నిండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల వల్ల పంటలు దెబ్బతింటే వెంటనే సర్వే చేసి నష్టపరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని వ్యవసాయాధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోనే ఉండాలని తెలిపారు.

తండావాసుల తండ్లాట

- నిధులు మంజూరైనా ముందుకుసాగని పనులు
- రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోడంతో నిలిచిన రాకపోకలు

కడ్తాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక గుర్లకుంట చెరువు నిండి అలుగు పారుతోంది. దీంతో గుర్లకుంట తండా ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గత ఏడాది చివరలో కడ్తాల్ నుంచి గుర్లకుంట తండా వరకు, బీటీ రోడ్డు నిర్మాణానికి సీఆర్ఆర్ నిధులు రూ.1 కోటి ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో జనవరి మాసంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పనులు ప్రారంభించిన గుత్తేదారు, తండాకు వెళ్లే నిర్మాణ పనులను వేగవంతంగా చేయకపోవడంతో నేటికి బీటీ పనులు పూర్తి కాలేదు. కేవలం రోడ్డుకు ఇరువైపులా షోల్డర్ వర్క్ పూర్తి చేసి వదిలేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తండాకు వెళ్లే దారి పూర్తిగా నిండి రాకపోకలు ఇబ్బందిగా మారింది. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన నాటి నుంచి సకాలంలో పనులు చేసి ఉంటే, రహదారి మీదుగా రాకపోకలు సాఫీగా సాగేవని తండావాసులు వాపోతున్నారు. అలాగే, మక్తమాధారం–పెద్దారెడ్డి చెరువుతండా రోడ్డు అధ్వానంగా మారింది. గోతుల్లో నీరునిలిచి, బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా తయారయింది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అలుగు పారుతున్న గుర్లకుంట చెరువు



మక్తమాధారం- పెద్దారెడ్డిచెరువు రోడ్డు దుస్థితి

అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు..

నిలిచిపోయిన రిజిస్ట్రేషన్

కొత్తూరు: ఓ అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదుతో కొత్తూరు తహసీల్దార్ జానకి తమ పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయలేదని ఆరోపిస్తు పెంజర్ల గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు గ్రామంలో ఉన్న పొలానికి సంబంధించిన పట్టాతో పొలాన్ని విక్రయించడానికి ఇతరులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వివరించారు. సదరు కొనుగోలు దారుడు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం మంగళవారం ఉదయం స్లాట్ బుకింగ్ చేసినట్లు వివరించారు. రిజిస్ట్రేషన్‌కోసం కార్యాలయానికి వెళ్లగా ఎవరో ఒకవ్యక్తి వచ్చి తమ పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని తహసీల్దార్‌ను కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆ ప్రక్రియను ఆపేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆ వ్యక్తి సూచనతో తహసీల్దార్ పూర్తి వివరాలు, పత్రాలను సరిచూసుకోకుండానే సదరు వ్యక్తి చెప్పినట్లు తమ రిజిస్ట్రేషన్ ఆపివేయడం బాధాకరమన్నారు. రిజిస్ట్రేషన్‌కోసం తాము కుటుంబ సభ్యులతో వేచి చూస్తున్నప్పటికీ తహసీల్దార్ కార్యాలయం నుంచి వెళ్లిపోయినట్లు బాధిత రైతులు ఆరోపించారు. ఈ విషయాన్ని రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ విషయం గురించి తహసీల్దార్ జానకిని వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా ఆమె అందుబాటులోకి రాలేదు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లిలో మంగళవారం సాయంత్రం ఎల్లమ్మతల్లి బోనాల పండుగ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, స్థానిక నాయకులు రాములు, అంజనేయులు యాదవ్, పరమేశ్‌గౌడ్, రమేశ్‌నాయక్, జంతుకరాములు, అల్లాజీ, జంగయ్య, శ్రీశైలం, కృష్ణయ్య, వెంకటయ్య, పర్వతాలు, గణేశ్, గిరి, ఎల్లయ్య, అల్లాజీ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న నాయకులు

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ జయలక్ష్మి

కొత్తూరు: ఆరోగ్యంపై మహిళలు జాగ్రత్తలు పాటించాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ జయలక్ష్మి సూచించారు. మంగళవారం నందిగామ మండలకేంద్రంలోని పీహెచ్‌సీని పరిశీలించారు. అనంతరం నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళల్లో తరచుగా వచ్చే అనారోగ్య సమస్యలు, వాటి నివారణపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పీహెచ్‌సీలు, ఆరోగ్యకేంద్రాల్లో మహిళలు, గర్భిణులకు అందిస్తున్న సేవల వివరాలను రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఆశాలకు హెచ్‌బీఎన్‌సీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు తులసీ, ఝూ న్సీ, మానస, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోడు ఆలకించండి

తలకొండపల్లి: మండలంలోని గట్టుఇప్పలిపల్లిని మండలంగా చేయాలని జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 65వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. దీక్షలు, ధర్నాలు చేస్తున్నా మా గోస ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తలకొండపల్లి మండల కేంద్రానికి వెళ్లి పనులు చేసుకోవాలంటే దూరభారం కారణంగా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా గట్టుఇప్పలపల్లిని మండలముగా చేయాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు



వెంకటరమణారెడ్డి అందజేసిన స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం: ఎంకేఆర్ ఫౌండేషన్ వేలాది మంది నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తయారు చేయించిన టెట్, డీఎస్సీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అభ్యర్థులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ఎంకేఆర్ ఫౌండేషన్ స్థాపించి ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. ఎనిమిదేళ్ల కాలంలో ఫౌండేషన్ ద్వారా 4984 మంది ఉచిత శిక్షణ పొందగా అందులో 1094 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న టెట్, డీఎస్సీల్లో ఫౌండేషన్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులు అత్యధిక శాతం సక్సెస్ సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి జెర్కొని రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భరత్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ కార్యదర్శి రాజ్‌కుమార్, అధ్యాపకులు నాగేశ్వర్‌రావు, ఫౌండేషన్ సభ్యులు కరుణాకర్, శ్రవణ్, నాని, జైపాల్, మహేశ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థిని చదువుకు అండగా..

ఆమనగల్లు: పట్టణానికి చెందిన నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు అండగా నిలిచింది. పట్టణానికి చెందిన రవి, లక్ష్మి దంపతుల కుమార్తె హర్షిణి ఉన్నత చదువులకు ఆర్థికంగా ఇబ్బందులు పడు తుండటంతో పట్టణానికి చెందిన జగన్ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ దృష్టికి తీసుకువెళ్లాడు. హర్షిణి ఉన్నత చదువుకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చాడు.